## 'ఆల్టర్నేటివ్' ఇంజనీరింగ్

# ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా)

ఎంసెట్‌లో మంచి ర్యాంక్ రాలేదు. అందుకు కారణాలు అనేకం. అయినప్పటికీ, ఇంజనీరింగ్ చేయాలని ఉంది. అలాంటి ఆకాంక్ష బలంగా ఉన్న విద్యార్థులకు ప్రత్యామ్నాయం ఉంది. తక్కువ వ్యయంతో ఇంజనీరింగ్ కోర్సును పూర్తి చేసే అవకాశం ఉంది. మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీతో ఇంటర్మీడియెట్ లేదా ఏదైనా డిసిప్లైయిన్‌లో డిప్లొమా ఉత్తీర్ణులకు ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్న సంస్థల్లో ప్రముఖమైనది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా). ఆసక్తి ఉంటే చాలు, నేరుగా ఈ సంస్థలో సభ్యుడిగా చేరిపోవచ్చు. ఆ సంస్థ నిర్వహించే పరీక్షలు పాసై ఇంజనీర్ కావచ్చు.

విజ్ఞులైన కొంత మంది ఇంజనీర్లు తమ ఆలోచనలను కలబోసుకునేందుకు ఇరవయ్యో శతాబ్దం తొలి రోజుల్లో ఏర్పాటు చేసుకున్న సంస్థ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా). వారి ఆలోచనలకు అనుగుణంగా 1920లో ఆవిర్భవించిన ఈ మొక్క నేడు మహా వృక్షంగా ఎదిగింది. నాటి మద్రాస్‌లో ఏర్పాటైన ఈ సంస్థ 1930 రాయల్ చార్టర్ పొందింది. సాధారణంగా స్వతంత్ర భారతావనిలో పార్లమెంట్ చేసే చట్టం ద్వారా ఇలాంటి సంస్థలు అనుమతి పొందుతాయి. సరిగ్గా దానికి సమానమైనదే రాయల్ చార్టర్. నాటి బ్రిటిష్ పాలకుల హయాంలో ఈ గుర్తింపు సంస్థకు లభించింది. అప్పటి నుంచి ఈ సంస్థ ఇంజనీరింగ్ సైన్స్ విస్తృతి, వ్యాప్తికి కృషి చేస్తోంది.

ఈ సంస్థకు దేశవ్యాప్తంగా 95 రాష్ట్ర, స్థానిక స్థాయి సెంటర్లు ఉన్నాయి. కోల్‌కతాలో సంస్థ ప్రధాన కార్యాలయం ఉంది. యాభై లక్షలకు మించిన సభ్యులు ప్రస్తుతం ఈ సంస్థలో ఉన్నారు. వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్, ద ఫెడరేషన్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆర్గనైజేషన్స్ తదితర ప్రపంచ స్థాయి సంస్థల్లో భారత తరపున ప్రాతినిధ్యం వహించే వృత్తిపరమైన వ్యవస్థ ఇది. ఇంజనీర్లకు తోడు అకడమీషియన్లు, పరిశోధకులతో కలిసి పనిచేస్తోంది. అటు ప్రభుత్వానికి ఇటు పరిశ్రమలకు ఇతోధిక సేవలను అందిస్తోంది.

1928లోనే అనియత విద్యావిధానంలో ఇంజనీరింగ్‌కు సంబంధించిన కోర్సులను సంస్థ ఆరంభించింది. బిఇ/బిటెక్‌తో సమానమైన కోర్సు ఇది.



### సెక్షన్ - ఎ (కామన్)

1. ఫండమెంటల్స్ ఆఫ్ డిజైన్ అండ్ మాన్యుఫాక్చరింగ్
2. కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మేటిక్స్
3. సొసైటీ అండ్ ఎన్విరాన్‌మెంట్
4. మెకానికల్ సైన్స్
5. ఇంజనీరింగ్ ఫిజిక్స్ అండ్ కెమిస్ట్రీ
7. ఇంజనీరింగ్ డ్రాయింగ్ అండ్ గ్రాఫిక్స్
8. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్
9. ఇంజనీరింగ్ మేథ్స్
10. ఎలక్ట్రికల్ సైన్స్

### ఇంజనీరింగ్ డిసిప్లిన్‌లు

1. కెమికల్ ఇంజనీరింగ్
2. సివిల్ ఇంజనీరింగ్
3. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్
4. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్
5. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్
6. మెకానికల్ ఇంజనీరింగ్
7. మెటీరియల్స్ అండ్ మెటలర్జికల్ ఇంజనీరింగ్
8. మైనింగ్ ఇంజనీరింగ్
9. ప్రొడక్షన్ ఇంజనీరింగ్
10. టెక్స్‌టైల్ ఇంజనీరింగ్
11. ఏరోస్పేస్ ఇంజనీరింగ్
12. అగ్రికల్చరల్ ఇంజనీరింగ్
13. ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరింగ్
14. మెరైన్ ఇంజనీరింగ్

యుపిఎస్‌సి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకుతోడు పలు పబ్లిక్, ప్రైవేటు సంస్థల గుర్తింపు ఉంది. ఉపాధి మొదలుకుని ప్రమోషన్ తదితరాలకు బిఇ/బిటెక్‌తో సమానంగా ఆ కోర్సును గుర్తిస్తున్నారు.

ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ప్రస్తుతం 14 డిసిప్లైయిన్‌లలో డిగ్రీ స్థాయి ఇంజనీరింగ్ కోర్సును అందిస్తోంది. కోర్సు యావత్తు రెండు సెక్షన్లుగా ఉంటుంది. సెక్షన్ ఎ అందరికీ సమానం. డిసిప్లైయిన్‌తో నిమిత్తం లేకుండా, కోర్సులో చేరిన అందరూ సెక్షన్ ఎ రాయాల్సిందే. సెక్షన్ బిలో మాత్రమే ఎంపిక చేసుకున్న డిసిప్లైయిన్‌ను బట్టి పేపర్లు వేర్వేరుగా ఉంటాయి.

సెక్షన్ ఎలో పది పేపర్లు ఉంటాయి. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులు ఈ కోర్సులో చేరితే పది పేపర్లు రాయాల్సిందే. అయితే, ఏదైనా పాలిటెక్నిక్ నుంచి మూడేళ్ళ డిప్లొమా ఉత్తీర్ణులు మొదటి నాలుగు పేపర్లు అంటే, 1. ఫండమెంటల్స్ ఆఫ్ డిజైన్ అండ్ మాన్యుఫాక్చరింగ్, 2. కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మేటిక్స్, 3. సొసైటీ అండ్ ఎన్విరాన్‌మెంట్, 4. మెకానికల్ సైన్స్ పాసైతే సరిపోతుంది. సెక్షన్ ఎ అనంతరం బిలోని పేపర్లు రాయడానికి ముందు ప్రాక్టికల్ శిక్షణ ఉంటుంది. అంటే ఎంపిక చేసిన డిసిప్లైయిన్‌కు సంబంధించిన శిక్షణ ఉంటుంది. సెక్షన్ బిలో తొమ్మిది పేపర్లు ఉంటాయి. సంస్థ ఆఫర్ చేస్తున్న 14 డిసిప్లైయిన్‌లలో ఏదైనా ఎంపిక చేసుకోవచ్చు. అలా రెండు సెక్షన్లు పూర్తి చేసిన వ్యక్తిని గ్రాడ్యుయేట్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్‌గా గుర్తిస్తారు. అయిదేళ్ళ అనంతరం అసోసియేట్ మెంబర్‌షిప్ ఇస్తారు.

ఈ కోర్సులో చేరిన ఇంటర్ ఉత్తీర్ణులను టెక్నీషియన్ మెంబర్లు అంటారు. అదే డిప్లొమా పాసై ఈ కోర్సులో చేరితే సీనియర్ టెక్నీషియన్ మెంబర్లు అంటారు. పరీక్షలు ఏటా రెండు సార్లు జూన్, డిసెంబరు నెలలల్లో ఉంటారు. పరీక్షలకు ఆరునెలల ముందు సభ్యత్వ కార్యక్రమాన్ని ఆరంభించుకోవడం మంచిది. ఈ ప్రక్రియకు సుమారు మూడు నెలలు పడుతుంది. మెంబర్‌షిప్ కోసం రూ.4,800 చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం చెల్లించిన తరవాత మెంబర్‌షిప్‌నకు తోడు సెక్షన్ ఎ లోని మొదటి నాలుగు పేపర్లకు సరిపోయే మెటీరియల్‌ను కూడా పంపుతారు. ఆ తరవాతి పేపర్లకు, అలాగే సెక్షన్ బిలోని పేపర్లకు మాత్రం సిలబస్, పుస్తకాలు మాత్రమే నిర్దేశిస్తారు. సెక్షన్ బి కోసం మరో రూ.2000 చెల్లించాలి. ఒక పర్యాయం కేవలం నాలుగు పేపర్లు రాసే వీలుంటుంది. పరీక్ష ఫీజు రూ.1200. కనీసం 50 శాతం మార్కులు సాధిస్తేనే ఒక పేపరు పాసైనట్టు పరిగణిస్తారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ www.ieindia.org చూడవచ్చు.

– వాహిని

### పద్ధతిగా కష్టపడితేనే...

– డాక్టర్ నాగభూషణరావు,
ఛైర్మన్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెంటర్,
ద ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా)

రెగ్యులర్ బిఇ/బిటెక్ మాదిరిగా ఈ కోర్సు పూర్తి చేద్దామంటే కుదరదు. పద్ధతిగా కృషి చేస్తేనే ఈ పరీక్ష పాసవగలుగుతారు. సానుకూలాంశాల విషయానికి వస్తే, రెగ్యులర్‌గా కాలేజీకి వెళ్ళాల్సిన అవసరం ఉండదు. విడివిడిగా పేపర్లు చదువుకుని పాస్ కావచ్చు. ఎంపిక చేసుకున్న డిసిప్లైయిన్ ఏదైనా, సెక్షన్ ఎ ఒక్కటే. అలాగే సెక్షన్ ఎ పాసైన తరవాత, అప్పటికి డిమాండ్ ఉన్న డిసిప్లైయిన్‌ను ఎంపిక చేసుకునే సౌలభ్యం సైతం ఉంటుంది. అదే రెగ్యులర్ ఇంజనీరింగ్ కాలేజీల్లో మొదటే డిసిప్లైయిన్‌ను ఎంచుకోవాలి.

బిఇ/బిటెక్‌లో చేరితే నాలుగేళ్ళ కాలంలో దాదాపు 50 సబ్జెక్టులు చదవాల్సి ఉంటుంది. ఇందులో చేరితే పండొమ్మిది పేపర్లతో ఇక్కడ పూర్తి చేసేయవచ్చు. పేపర్లు తక్కువ అయినా, ఒక్కో సబ్జెక్టు లోతుగా ఉంటుంది. అందువల్ల డిసిప్లైయిన్‌పై మంచి అవగాహన కలుగుతుంది. రెగ్యులర్ డిగ్రీ కోర్సులో మాదిరిగా నిర్దేశిత పుస్తకాలను చదివితే ఇక్కడ సరిపోదు. ప్రత్యేకంగా ఇచ్చే నోట్సులూ ఉండవు. సంస్థ ఇచ్చిన సిలబస్‌కు లోబడి పలు పుస్తకాలను అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ప్రశ్నపత్రంలోనూ ఆ తేడా స్పష్టంగా కనిపిస్తుంది. రెగ్యులర్ కోర్సులో కొన్ని నిబంధనలకు లోబడి ప్రశ్నపత్రాన్ని రూపొందిస్తారు. ఇక్కడ సిలబస్ ఎంత ఉన్నప్పటికీ, కొన్ని చాప్టర్ల నుంచే అన్ని ప్రశ్నలూ అడగవచ్చు. ఇక్కడ ఊహించడానికి, ఏదోలా మార్కులు పొందేందుకు వీలుండదు. ఫలితంగా యావత్తు సబ్జెక్టును నిర్దేశిత సిలబస్‌కు అనుగుణంగా ప్రతి విద్యార్థి అధ్యయనం చేయాల్సి ఉంటుంది. దాంతో థియరీ పరంగా సమగ్ర పరిజ్ఞాన అవగాహనకు అవకాశం ఈ కోర్సులో ఉంటుంది.

ఇక్కడ ప్రాక్టికల్ శిక్షణ సైతం కట్టుదిట్టంగా ఉంటుంది. సెక్షన్ ఎ లోని అన్ని సబ్జెక్టులు పాసైన తరవాత, ఎంపిక చేసుకున్న డిసిప్లైయిన్‌ను బట్టి ప్రాక్టికల్ శిక్షణ ఉంటుంది. ఆమోదిత ఇంజనీరింగ్ కళాశాలలో, సంస్థ ప్యానల్‌లోని రిఫ్రీ (సాధారణ పరిభాషలో గైడ్ అంటారు) నేతృత్వంలో శిక్షణ ఉంటుంది. సంబంధిత డైరీ, రికార్డులు నిర్వహించాలి. అప్పుడే ప్రాక్టికల్ శిక్షణ పూర్తి చేసినట్లుపుతుంది. ఆ తరవాతే, సెక్షన్ బి రాసేందుకు ఒక విద్యార్థి అర్హుడు కాగలడు.

కరికులమ్ యావత్తు పకడ్బందీగా ఉండటం వల్ల ఈ కోర్సు చేసిన వ్యక్తి ఇంజనీరింగ్‌లో థియరీ పరంగా, ప్రాక్టికల్ పరిజ్ఞానంలో పరిపూర్ణత్వం సాధించే వీలు ఉంటుంది. ముఖ్యంగా ఒక విషయం, రెగ్యులర్‌గా కాలేజీకి వెళ్ళలేదనే భావం తప్ప మరేదీ ఈ కోర్సులో ఉండదు. ఒక పద్ధతి ప్రకారం చదువుకుంటూ, నిర్దేశిత కాలంలో కోర్సు పూర్తి చేస్తే ఎంటెక్, ఆపై కోర్సులూ చేయవచ్చు.

మంచి ఉపాధి పొంది, ఇంజనీర్‌గా మీరు కన్న కలలు నిజం చేసుకోవచ్చు.

**ద ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెంటర్, విశ్వేశ్వరయ్య భవన్, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004. ఫోన్: 040-23314969, 23307901**

## ఇంటర్వ్యూ

# మేధో సంపత్తికి పెరుగుతున్న డిమాండ్

ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా పేరుగాంచిన బిల్‌గేట్స్ "ఐ యామ్ ఏ నాలెడ్జ్ వర్కర్..... టు డే ద టూపర్స్ ఆఫ్ ద బెస్ట్ యూనివర్సిటీస్ ఆర్ మై ఎంప్లాయిస్" అని ఉద్ఘాటిస్తున్న విషయాలను ఒకసారి సునిశితంగా పరిశీలిస్తే .... మేధో సంపత్తుకు ఎంతటి ప్రాధాన్యం ఉందో చెప్పవచ్చు. నేటి సమాజంలో ఆస్తిని నమ్ముకునే వారికంటే తెలివిని నమ్ముకున్న వారు మంచి గుర్తింపును పొందడమే కాకుండా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. అయితే మారుతున్న ప్రస్తుత సమాజంలో మంచి ఉపాధిని అందించే న్యాయ విద్యాకోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా ఉస్మానియాయూనివర్సిటీ న్యాయ కళాశాల ముందుకు సాగుతోంది. ప్రస్తుత సమాజంలో న్యాయవిద్యకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని వివిధ రకాల షార్ట్‌టర్మ్, పిజి డిప్లొమా కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. వర్సిటీ అందిస్తున్న పిజి డిప్లొమా కోర్సులు వాటికి ఉన్న ప్రాముఖ్యత, ఉపయోగాలు, ఉపాధి అవకాశాలపై కోర్సుల అడ్మిషన్స్ కమిటి కన్వీనర్ ప్రొఫెసర్ జిబి రెడ్డిని ఆన్‌లైన్ కలిసింది. ఈ కోర్సులకు సంబంధించిన పలు అంశాలను ఇలా వివరించారు.

– ప్రొ.జి.బి.రెడ్డి
ఉస్మానియా యూనివర్సిటీ
లా కాలేజి అడ్మిషన్స్ కమిటీ కన్వీనర్

**కోర్సుల వల్ల ఎలాంటి ఉపాధిని పొందవచ్చు?**

ప్రస్తుతం ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఇన్సూరెన్స్ రంగం,టాక్సేషన్, లీగల్ ఫీల్డ్, పోలీసు డిపార్టుమెంట్, ఫార్మాస్యూటికల్, ఐటి రంగాల్లో మేనేజర్లు, కన్సల్టెంట్లుగా మంచి ఉద్యోగాలు పొందవచ్చు.

**ఉద్యోగస్తులకు ఏ విధంగా ఉపయోగపడుతుంది?**

ముఖ్యంగా ఉద్యోగాలు చేసే వారికి ఈ కోర్సులు చాలా ఉపయోగపడతాయి. ఉద్యోగాలు చేస్తున్న వారు ఆయా రంగాల్లో రాణించేందుకు, పదోన్నతులు పొందడం కోసం ఈ కోర్సులు దోహదపడతాయి. పోలీసు డిపార్టుమెంటు, ఇన్సూరెన్స్ రంగాల్లో ఉన్న వారు, ప్రభుత్వ ఉద్యోగులు, సినిమా రంగంలో ఉన్న వారికి ఈ కోర్సులు ఎంతో ఉపయోగకరం. సంవత్సరాల తరబడి చదివే తీరిక లేని వారికి ఈ కోర్సులు మంచి అవకాశంగా చెప్పవచ్చు.

**ఈ కోర్సులకు కనీస అర్హత, సీట్ల వివరాలు, కోర్సు కాలపరిమితి ఎలా ఉంటుంది?**

వర్సిటీ అందిస్తున్న మూడు డిప్లొమా కోర్సులకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిసిప్లీన్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఏడాది కాల వ్యవధి కలిగిన వీటిలో ప్రతి కోర్సుకు 80 సీట్లు ఉన్నాయి. అందులో 20 సీట్లు స్పాన్సర్డ్ కింద, 60 సీట్లు నాన్‌స్పాన్సర్డ్ కింద ఎంపిక చేస్తారు.

**అడ్మిషన్లు ఎలా కల్పిస్తారు?**

ఈ కోర్సుల్లో చేరదలిచిన వారు ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశపరీక్ష రాయాల్సి ఉంటుంది. అందులో పొందిన ర్యాంకుల ఆధారంగా అడ్మిషన్లు కల్పిస్తారు. ఈ కోర్సులకు సంబంధించిన ప్రవేశ పరీక్ష ఆగస్టు 23న ఓయు లా కళాశాలలో జరుగుతుంది. విద్యార్థులు యూనివర్సిటీ ప్రెస్‌లో పొందిన దరఖాస్తులను పూర్తి చేసి ఆగస్టు 13 లోగా అందజేయాల్సి ఉంటుంది.

మరిన్ని వివరాలు కావాల్సిన వారు ఓయు వెబ్‌సైట్ చూడవచ్చు.

– రేగుంట వెంకట్,
ఆన్‌లైన్ తార్నాక, హైదరాబాద్

**ఉస్మానియా యూనివర్సిటీ ఏయే డిప్లొమా కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది?**

ఉస్మానియా యూనివర్సిటీ మూడేళ్ల, ఐదేళ్ల లా కోర్సులతో పాటు ప్రస్తుతం మూడు రకాల పిజి డిప్లొమా కోర్సులను ప్రవేశపెట్టింది. వాటిలో సైబర్ లా, టాక్సేషన్ అండ్ ఇన్సూరెన్స్, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ(మేధోసంపత్తు)లో పిజి డిప్లొమా కోర్సులు ఉన్నాయి.

**కోర్సు ఫీజులు ఎలా ఉన్నాయి? ఇతర యూనివర్సిటీలకు ఏమైనా తేడా ఉందా?**

ఉస్మానియా యూనివర్సిటీ అందిస్తున్న సైబర్‌లా, టాక్సేషన్ అండ్ ఇన్సూరెన్స్ లా డిప్లొమా కోర్సులకు నాన్‌స్పాన్సర్డ్ విద్యార్థులు రూ.7500, స్పాన్సర్డ్ విద్యార్థులు రూ.10,650 చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ఇంటలెక్చువల్ లా డిప్లొమా కోర్సుకు స్పాన్సర్డ్ విద్యార్థులు రూ.8500, స్పాన్సర్డ్ విద్యార్థులు అయితే రూ. 5,650 చెల్లించాల్సి ఉంటుంది. ఈ కోర్సులను ఇతర ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు కూడా అందిస్తున్నాయి. అయితే ఈ సంస్థలు ఫీజులను కూడా భారీగానే లక్షల్లో వసూలు చేస్తుంటాయి. కొన్ని ఇన్‌స్టిట్యూట్లు అయితే కేవలం మూడు, నాలుగు రోజులు నిర్వహించే శిక్షణ తరగతులకు రూ.10వేల నుంచి రూ. 20 వేలు వసూలు చేస్తున్నారు. ఏడాది డిప్లొమా అయితే ఫీజులను లక్షల్లో వసూలు చేస్తున్నారు.

**ఏయే రంగాల్లో ఈ కోర్సుల ప్రాముఖ్యం ఉంది?**

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు మారాలి. ఈ క్రమంలోనే మేధోసంపత్తి హక్కుల ప్రాధాన్యం పెరిగింది. ముఖ్యంగా ఫార్మాస్యూటికల్, ప్రచురణ రంగం, సినిమారంగం, బయోటెక్నాలజీ రంగం, పేపెంటు హక్కులు, కాపీరైటు వంటి రంగాల్లో వీటి ప్రాముఖ్యం ఎంతో ఉంది. అలాగే ఈ-కామర్స్ , సైబర్ నేరాలు,సైబర్ లావాదేవీలు, అమ్మకాలు, కొనుగోళ్లు, ఆన్‌లైన్ షేర్‌ట్రేడింగ్ తదితర రంగాల్లో వీటి ప్రాధాన్యం అనివార్యంగా మారింది. ప్రపంచీకరణ నేపథ్యంలో ఇన్సూరెన్స్, టాక్సేషన్, ఎలక్ట్రానిక్ ఒప్పందాల వంటి రంగాల్లోనూ వీటి ప్రాముఖ్యం ఎంతో ఉంది. డిజిటల్ సంతకాలు, క్రెడిట్ కార్డుల దుర్వినియోగాన్ని అరికట్టడంలో కూడా ఈ కోర్సుల అవసరం ఎంతో ఉంది.

**కోర్సుల వల్ల ఎలాంటి ఉపాధిని పొందవచ్చు?**

ప్రస్తుతం ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఇన్సూరెన్స్ రంగం,టాక్సేషన్, లీగల్ ఫీల్డ్, పోలీసు డిపార్టుమెంట్, ఫార్మాస్యూటికల్, ఐటి రంగాల్లో మేనేజర్లు, కన్సల్టెంట్లుగా మంచి ఉద్యోగాలు పొందవచ్చు.

**ఉద్యోగస్తులకు ఏ విధంగా ఉపయోగపడుతుంది?**

ముఖ్యంగా ఉద్యోగాలు చేసే వారికి ఈ కోర్సులు చాలా ఉపయో

## కంబైన్డ్‌గా చదివితే...

ప్ర: కాంపిటేటివ్ పరీక్షలు రాయడానికి ఒంటరిగా చదువుకుంటే మేలా? కంబైన్డ్‌గా చదివితే మేలా? ఎలాంటి ప్రదేశంలో చదవాలి? దయచేసి తెలపండి. నేను గ్రూప్స్ రాయబోతున్నాను?

– జిన్నా అహమ్మద్, సత్తెనపల్లి

కాంపిటేటివ్ పరీక్షల్లో కంబైన్డ్‌గానే చదవడం మంచి ఫలితాలిస్తుంది. దీనివల్ల సబ్జెక్ట్ రెండు కోణాల్లో అర్థమవుతుంది. ఒక్కరికన్నా ఇద్దరివల్ల సీరియస్‌నెస్ పెరుగుతుంది. కానీ ఆ సమయంలో సంభాషణలు సంతకెళ్లిపోకుండా జాగ్రత్తపడాలి. కంబైన్డ్ స్టడీ వల్ల లాభం ఎలా ఉంటుందని మీకు అనుమానం రావచ్చు. ఇప్పుడు నా దగ్గర ఒక రూపాయి, మీ దగ్గర ఒక రూపాయి ఉన్నాయనుకోండి. మనిద్దరం అవి మార్చుకుంటే ఇద్దరి దగ్గర మళ్లీ చెరికో రూపాయ మాత్రమే ఉంటుంది. కానీ మీ దగ్గర ఒక ఐడియా, నా దగ్గర ఒక ఐడియా ఉన్నాయనుకోండి. అవి ఇద్దరు చెప్పుకుంటే నావద్ద రెండు ఐడియాలు, మీవద్ద రెండు ఐడియాలు ఉంటాయి. ఈరకమైన ఇచ్చిపుచ్చుకునే ధోరణి వల్ల జ్ఞానం పెరుగుతుంది.

## పిల్లలు రాయడానికి పెన్నా? పెన్సిలా

ప్ర: పిల్లలు పెన్సిల్‌తో రాయడం మంచిదా? పెన్నుతో రాయడం మంచిదా?

– ఎ.వి.ప్రకాశమణి, కరీంనగర్

ప్రారంభంలో పెన్సిల్‌తోనే రాయడం మంచిది. దానివల్ల రాత కూడా అందంగా ఉంటుంది.

## వేగలేక చస్తున్నా?

ప్ర: మా అబ్బాయితో నేను వేగలేక చస్తున్నాను. చదివేది ఎనిమిదో తరగతే కానీ చదివించలేకపోతున్నాను. ఒక్కచోట కుదురుగా కూర్చుని చదవడు. ఇలా కూర్చుంటాడు నేను పని చేసుకుంటుండగా తుర్రుమని పారిపోతాడు. టీవీ దగ్గరుంటాడు, లేదా బాత్‌రూమ్‌లోకి వెళ్లిపోతాడు. అందులోంచి ఓపట్టాన బయటకు రాడు. నేనేం చేయాలో అర్థం కావడం లేదు. నాకు బిపీ పెరిగిపోతుంది?

– వె.లక్ష్మీభవానీ ప్రసాద్, రాజమండ్రి

ముందుగా మీవాడికి చదువుపై శ్రద్ధ పెంచాలి. మీకోసం కాదు, తన కోసం చదువుతున్నాడని సున్నితంగా చెప్పాలి. మీరు వెంటపడినంత మాత్రాన చదివేస్తాడని అనుకోకండి. అలా చదివితే అది కష్టపడి చదవడం అవుతుంది, అలాకాకుండా ఇష్టపడి చదవాలి. ఇటీవల పరిశోధనల్లో తేలిన విషయమేమంటే కొంతమంది పిల్లలు తల్లిదండ్రుల ర్యాగింగ్ భరించలేక బాత్‌రూమ్‌లోకి పారిపోయి అక్కడ ప్రశాంతంగా ఓ బల్ల మీద కూర్చుంటున్నారు. ఆ ఇంట్లో అదొక్కటే అతడికి సురక్షిత ప్రాంతం అనుకుంటాడంట. మనం అతనికేదో అతిమాత్ర వ్యాధి లేదా మరోటి అనుకుని డాక్టర్లను కలుస్తాం. దీనికి పరిష్కారాలు రెండు మూడున్నాయి. మీరుమాత్రం అతడిని చదివించాలనుకున్నప్పుడు మీరు కూడా పక్కన కూర్చొని ఏదో చదువుకోండి, లేదా రామకోటి రాసుకోండి. అలా ఉదయం ఓ గంట, సాయంత్రం ఓ గంట చేసి చూడండి. చాలా మార్పు మీ ఇద్దరిలో వస్తుంది. అప్పటికీ మీవల్ల కాదంటే హాస్టల్లో వెయ్యడమో, నావద్దకు తీసుకురావడమో చేయండి.

## భాష విచిత్రంగా ఉంది!

ప్ర: ఈమధ్య మా అబ్బాయి భాష చాలా విచిత్రంగా ఉంటుంది. తెలుగు పండితుడినైనా నాకు అర్థంకావడం లేదు. అలా ఎందుకు వచ్చిందో ఆశ్చర్యంగా ఉంది. భోజనంలో కూర బాగుంటే 'కేక' అంటున్నాడు. వాడికేదైనా పైత్యం ఉందేమోనని భయపడి అడిగితే 'కేక' అంటే బావుందంటున్నాడు. ఈమధ్య 'శ' అని పలకలేకపోతున్నాడు. పెళ్లికి బదులు పెల్లి అంటున్నాడు, మళ్లీ మళ్లీ అనడానికి మల్లి మల్లి అంటున్నాడు. 'పరీక్షలు బాగా రాయి నాయనా అంటే 'ఇరగదీస్తా' అంటున్నాడు.

డాక్టర్ బి.వి.పట్టాభిరామ్
M.A., Ph.D
www.pattabhiram.com

## క్రాస్‌రోడ్స్

చిరునామా: **క్రాస్‌రోడ్స్**, కేరాఫ్ ఎడ్యుకేషన్ డెస్క్, ఆంధ్రజ్యోతి, ప్లాట్ నెం.76, రోడ్‌నెం.70, ఆశ్వినీ ఎన్‌క్లేవ్, హుడాహైట్స్, జర్నలిస్ట్ కాలనీ, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033

మా ఇంట్లో ఎవరూ ఇంత విచిత్రంగా మాట్లాడం కానీ వీడికి ఇది ఎలా వచ్చింది? దీనికి హైదరాబాద్‌లో ఎవరైనా స్పీచ్ థెరపిస్ట్‌లు ఉంటారా? దయచేసి తెలియచేయండి?

– ఎ.కృష్ణమాచార్యులు, తిరువూరు

జ: ఇదేమీ జబ్బుకాదు, టీవీలో యాంకర్స్, సినిమాలో విలన్ల భాష ఇది. అలా మాట్లాడటం ఫ్యాషనైపోయింది. దీనికి విరుగుడు ఉంది. భాష సరిగా ఉచ్చరించలేని యాంకర్స్ ఉన్న ఛానల్స్ రెండు మూడున్నాయి అవి కట్టేయండి. వాళ్లు 'పెళ్లి రోజు శుభాకాంక్షలు' అంటున్నారు. పెద్ద అమ్మాయిలు కూడా అలా మాట్లాడి భాషను ఖూనీ చేయడంతోపాటు టీవీల్లో చూసి తెలుగు నేర్చుకుంటున్న ప్రవాసాంధ్రుల పిల్లలు అదే అసలైన తెలుగు అనుకుంటున్నారు. ఇక సినిమాల భాష



ఎలా ఉన్నా మీరు ఇంట్లో మంచి భాష మాట్లాడుకుంటూ వారు పొరపాటు పలికినప్పుడు అప్పటికప్పుడే సరిదిద్దండి.

## ఇలా రాసుకునే వారుంటారా?

ప్ర: మా అమ్మాయి పదో తరగతి చదువుతోంది. ఈమధ్య తనకు అబ్బాయిలు లవ్ లెటర్లు రాస్తున్నారని, నాలుగైదు లేఖలు తెచ్చి ఇచ్చింది. మేం ఈ విషయాన్ని స్కూలు టీచర్ దృష్టికి తీసుకువెళ్లాం. ఆవిడ మిగతా విద్యార్థుల నోట్స్‌లు చూసి ఆ హ్యాండ్‌రైటింగ్ ఉన్న వాళ్లెవరూ లేరని చెప్పింది. కానీ ఒక ఆశ్చర్యమైన విషయాన్ని కూడా చెప్పింది. ఆ ఉత్తరాల్లోని రాత మా అమ్మాయి రాతలానే ఉంది కాబట్టి అవి తనే రాసుకుని ఉండవచ్చు అని చెప్పింది. ఇది మేం సమ్మలేకపోతున్నాం. ఇలా రాసుకునే వారుంటారా? అయినా ఎందుకు రాసుకుంటారు? మాకు చాలా కంగారుగా ఉంది. దయచేసి ఆంధ్రజ్యోతి ద్వారా తెలపండి. మేం మా పేరు రాయనందుకు క్షమించండి?

– సోదరి

జ: ఐడెంటిటీ క్రైసిస్ అనే సమస్య ఉన్నవారు తమని ఎవరూ గుర్తించడం లేదనీ, తనతో ఎవరూ మాట్లాడటం లేదని ఇలాంటి విచిత్రమైన పనులు చేసి అదెవరూ తెలుసుకోలేరని అనుకుంటారు. గుర్తింపు కోసం ఆరాటపడే పిల్లలు సహజంగా నలుగురిలో తిరగరు. కానీ అకస్మాత్తుగా తమ విలువ పెరగాలనుకుంటారు. పాఠశాలలో ఇతర అమ్మాయిలకు బాయ్‌ఫ్రెండ్స్ ఉండి తనకు లేకపోయినా ఇలాంటి ఉత్తరాలు తామే రాసుకుని సంచలనం సృష్టిస్తారు. పైగా ఒకరిద్దరు అబ్బాయిల మీద అనుమానం ఉందంటారు. పేరెంట్స్ వారిని చితక్కొట్టిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. మీరు మంచి స్నేహితురాలిగా మారితే ఈ చిక్కులన్నీ విడిపోతాయి.